సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 18 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 10



# అభివృద్ధి, సంక్షేమం వైపు పయనిస్తున్న తెలంగాణ

ప్రజల మనోభీష్టం మేరకు అనేక సంస్కరణల కు శ్రీకారం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2 లో

# వరంగల్ సమగ్రాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

8 లో







## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా
# సీఎం రేవంత్ రెడ్డి కృషి

రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం హనుమ కొండ జల్లా కలెక్టర్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై కలెక్టరేట్ లో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి మిగతా 2లో..

## పల్లెలు మురిసేలా..
# గ్రామాల్లో స్వచ్ఛత మెరవాలి

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు అన్ని గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమాలు

గ్రామీణ మంత్రి ధనసరి సీతక్క

2 లో



## సంక్షేమ కార్యక్రమాల అమలులో
# మన రాష్ట్రం దేశానికే ఆదర్శం

ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



3 లో



2 లో

## కలెక్టర్ కార్యాలయంలో
# కాంగ్రెస్ నేతల గొడవలు

కలెక్టర్ విజ్ఞప్తితో వేదిక దిగిన డిసిసి అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి

## అభివృద్ధి ,సంక్షేమానికి
# ప్రభుత్వం పెద్దపీట

తెలంగాణ ప్రజా పాలన వేడుకల్లో

అటవీ ,అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య



5 లో



## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి




మొదటి పేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అంతకు ముందు హనుమకొండ అదాలత్ కూడలిలోని అమర వీరుల స్తూపం వద్ద అమరవీరులకు మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పూలను సమర్పించి అంజలి ఘటించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు , నా యకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయిన తల్లిని కొడుకుకు అప్పగింత



మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని వేములపల్లి గ్రామంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఓ మహిళను గుర్తించి తన కొడుకు అప్పగించిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం వినాయక నిమజ్జనం సందర్భంగా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పాను గంటి విజయ్ కుమార్ బందోబస్తు చేపట్టారు. ఆ క్రమంలో మతిస్థిమితం కోల్పోయిన మహిళ గురించి సమాచారం ఆయనకు ఇవ్వడంతో, ఎస్బ్సి బి, అశోక్ సూచన మేరకు ఆమె దగ్గర ఉన్న ఆధార్ కార్డు ప్రకారం ఎంక్వయిరీ చేయగా ములుగు జిల్లా గణపురం కు చెందిన డేగల వరక్క గా గుర్తించారు. వివరాల ప్రకారం ఆమె కొడుకుకు సమాచారం ఇవ్వడంతో ఈనెల 13వ తేదీ నుంచి మతిస్థిమితం సరిగా లేక కనపడుటలేదని తెలిపారు. ఈ క్రమంలో ఆమెను తన కొడుకు డేగల రవికి అప్పగించారు. మతిస్థిమితం లేని తల్లిని, కొడుకుకు అప్పగించేందుకు కృషిచేసిన ఎస్ఐబి అశోక్, కానిస్టేబుల్ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సారంగపాణిల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పల్లెలు మురిసేలా..
# గ్రామాల్లో స్వచ్ఛత మెరవాలి...

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్): గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం ప్రగతి సాధిస్తుందని, పల్లెలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం కూడా సౌభాగ్యంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాన్ని మహబూబాబాద్ పార్ల మెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ములుగు గ్రామపంచాయితీలో ఏర్పాటు చేసిన మహిళలకు, పురుషుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ హెల్త్ క్యాంపు ను మంత్రి ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవ 2024 సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్ముడి కలలను నిజం చేసేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో గతేడాది 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2 వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచి స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలనే సంకల్పంతో అధికారులు ముందుకు సాగలన్నారు. పారిశుద్ధ్యం బాగుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. పారిశుధ్యం లోపిస్తే జనం అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా 15 రోజులపాటు అన్ని గ్రామాలల్లో ఈ కార్యక్రమాలలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి, స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారాల ఏర్పాటు, గ్రామసభ నిర్వహణ, తల్లి



పేరుతో ప్రతి ఒక్కరూ, ఒక మొక్క నాటడం, విద్యార్థులకు స్వచ్ఛత కార్యక్రమాలపై వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం, ఇంటింటికి తిరిగి స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో అనంతరం మంత్రి, ఎంపి మొక్కలను నాటారు. అంతకుముందు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం పోస్టర్లను మంత్రి ఆవిష్కరించి, హాజరైన వారితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డిపిఓ దేవరాజ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం వైపు పయనిస్తున్న తెలంగాణ

వరంగల్ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రజానీకం ఆకాంక్షల కు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం వైపు పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలం గాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ ఓ సిటి ఎదురుగా గల ఐడిఓసి మైదానంలో జాతీయ పతాకాన్ని మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సవాలక్ష సమస్యలు అప్పుల సమస్యలు ఉన్నప్పటికి తెలం గాణ ప్రజల మనోభిష్టం మేరకు ప్రభుత్వం అనేక సంస్కరణ లకు శ్రీకారం చుట్టిందన్నారు. తొలిసారి రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్ధ పాలన జరుగుతుందన్నారు. అంతకు ముందు ఖిలా వరంగల్‌లోని అమర వీరుల స్తూపం వద్ద అమర వీరులకు పూలతో అంజలి ఘటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, ఎంపి కడియం కావ్య, కలెక్టర్ డాక్టర్ సత్యశారద, ఎమ్మెల్సీ బస్వారాజు సార య్య,



ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి,కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్రెడ్డి, డిసిపి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ నేతల గొడవలు

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్); ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రూప్ తగాదాలు బగ్గుమన్నాయి. కలెక్టర్ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ గొడవలకు నిలయంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం వేడుకలే పార్టీ అంతర్గత విభేదాలకు వేదిక అయ్యాయి. జనగామ జిల్లాలోని డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, అదే పార్టీకి చెందిన సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ లకు చెందిన కార్యకర్తలు ఏ హోదాతో అధికారిక కార్యక్రమంలో కొమ్మూరి ప్రతాపరెడ్డికి స్థానం ఇచ్చారని





కలెక్టర్ తో గొడవ పడ్డారు. దీంతో ఇరువర్గాల కార్యకర్తల మధ్య తోపులాటలు గొడవలకు పాల్పడ్డారు. చివరకు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కొమ్మూరి ప్రతాపరెడ్డిని వేదిక దిగాల్సిందిగా విజ్ఞప్తి చేయడంతో ఆయన వేదిక దిగారు దీంతో కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలతో పాటు సుధాకర్, సత్యనారాయణ రెడ్డి వర్గీయులు కొమ్మూరి ప్రతాపరెడ్డి వర్గీల మధ్య తోపులాటం జరిగాయి.

## పరకాల సింగల్ విండో సొసైటీ చైర్మన్ నాగయ్య సస్పెండ్

**సొసైటీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి**



పరకాల, సెప్టెంబర్19, మేజర్ న్యూస్: పరకాల సింగల్ విండో సొసైటీ చైర్మన్ గుండెబోయిన నాగయ్య 2021 – 2022 సంవత్సరం గాను సొసైటి కి సంబంధించిన ఆడిట్ లెక్కలు తప్పిదాలు చూపించడం , ఒడిసిమెస్ గోదాములో ఎలాంటి అనుమతులు లేకుండా అవినీతికి పాల్పడడం జరిగిందని జిల్లా అధికారుల పరిశీలనలో ఆరోపణలు నిర్ధారణ కావడంతో జిల్లా అధికారులు పరకాల సొసైటీ చైర్మన్ గుండెబోయిన నాగయ్యను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సొసైటీ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం పరకాల సొసైటీ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి కి సొసైటీ చైర్మన్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి సొసైటీ చైర్మన్ పదవి బాధ్యతలు మంగళవారం చేపట్టారు.

## బచ్చన్నపేట లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం




బచ్చన్నపేట సెప్టెంబర్ 17( మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో వివిధ కార్యాలయం వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారత ప్రభుత్వం లో విలీనమైన రోజున రాష్ట్రంలో ప్రజా పాలన మొదలయిందని అందుకే సెప్టెంబర్ 17 న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, నాయకులు గుర్రపు బాలరాజు, తమ్మడపల్లి మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు, నారాయణపురం మాజీ సర్పంచ్ మాసపేట రవీందర్ రెడ్డి, దాచేపల్లి నర్సింగరావు, దాచేపల్లి రాజయ్య,కార్యకర్తలు లీల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్): జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల





నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ సత్యాపాల్ రెడ్డి, పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యులుగా సామల శ్రీనివాస్

భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యులుగా సామల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర టీయూడబ్ల్యూజే ఐజేయు ఎగ్జిక్యూటివ్ సమావేశంలో టి యు డబ్ల్యు జె ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు విరహత్ అలీ , రామ్ నారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యులుగా సామల శ్రీనివాస్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి టి యు డబ్ల్యు జె ఐజేయు జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ శ్రీనివాస్ ఎన్నికపై ప్రకటన విడుదల చేశారు.గతంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా సేవలం దిస్తున్నందుకు గుర్తించి రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న యూనియన్ టియుడబ్ల్యూజే ఐజేయూ యూనియన్ .తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల హెల్త్ సమస్యలపై ఎప్పటికప్పుడు




సమాచారం అందిస్తూ వారికి సేవలు చేసే విధంగా ఈ హెల్త్ కమిటీ పనిచేస్తుందని అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ,రామ్ నారాయణ అన్నారు.నా ఎన్నిక సహకరించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శుల క్యాతం సతీష్ కుమార్ శామంతుల శ్యామ్ కుమార్ కు భూపాలపల్లి జిల్లా శాఖకు సామల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ కార్యక్రమాల అమలులో మన రాష్ట్రం దేశానికే ఆదర్శం

**ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్); సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిస్తున్నామని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని, ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు.ఆ తరువాత తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పించినఅనంతరం ముఖ్య అతిథి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తదుపరి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం పైనే దృష్టి పెట్టి, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. సెప్టెంబర్ 17 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థను ఐటిఐ 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కారణంగా ఈ వేడుకలు నిర్వహించడం సంతోష దాయకం అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తికి చెందిన చాకలి ఐలమ్మ భూస్వాములను, నిజాం నవాబులను ఎదిరించి విరోచితంగా పోరాడి కొండ లక్ష్మణ్ బాపూజీ సహకారంతో కోర్టులో గెలిచిన ధీర వనిత అన్నారు. దొడ్డి కొమురయ్య, బందగి, నల్ల నరసింహులు, వీరంతా నిజాం నవాబులతో పోరాడి వీరమరణం పొందిన వారిని వారు గుర్తు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని




కడవెండి, పాలకుర్తి తొర్రూరు, అమ్మాపూర్, కూటిగల్ కిలాశాపూర్ ,బైరాన్ పల్లి, పరకాల తదితర గ్రామాలన్నీ దోపిడికి గురైన గ్రామాలని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ పరిపాలనకొచ్చి న 48 గంటల్లోనే ఆరు హామీల అమలుపట్ల చిత్తశుద్ధి కనపరిచి అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. 28- 12 -2003 నుండి 6-1 -2024 వరకు గ్రామ సభలు నిర్వహించి ఆరు గ్యారెంటీ హామీల అమలు కోసం కృషి చేస్తున్నారన్నారు. తద్వారా జనగామ జిల్లాకు సంబంధించి ఒక లక్ష 77 వేల దరఖాస్తులను తీసుకొని కంప్యూటరీకరణ చేశామన్నారు. ప్రజాపాల సేవ కేంద్రం ద్వారా జనగామ జిల్లాకు సంబంధించిన 15,954 మంది ఆరు పథకాల కొరకై దరఖాస్తు చేసుకున్నారని వారు వివరించారు. మహాలక్ష్మి పథకం కింద కోటి రెండు లక్షల 71 వేల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తూ 78,000 మంది వినియోగదారులకు లక్ష 28 వేల గ్యాస్ సిలిండర్ లను పంపిణీ చేశామన్నారు . ఈ పథకం అమలు చేయడం ద్వారా మూడు కోట్ల 87 వేల రూపాయల సబ్సిడీ అందించామని తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులను పూర్తిగా మాఫీ చేస్తూ జిల్లాకు సంబంధించిన 85 వేల 796 మందికి ఈ పథకం వినియోగించు కున్నారని దీని ద్వారా 13 కోట్ల 64 లక్షల 93 వేల రూపాయల సబ్సిడీ పొందార ని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం గతంలో ఐదు లక్షలగా ఉండేదని నేడు 10 లక్షలు చేయటంతో జనగాం జిల్లాకు సంబంధించిన 2009 మంది లబ్దిదారులు వివిధ చికిత్సలు చేయించుకున్నారని అన్నారు . ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకై ఈ సంవత్సరంలోనే 4 లక్షల 50 వేల మంది లబ్దిదారులకు ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 మందిని ఎంపిక చేసి సగృహాలు ఇస్తామని వారు తెలిపారు . రైతు రుణమాఫీ కింద వేల కోట్ల రూపాయలు సబ్సిడీపై అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ దేశంలోనే రైతుకు వెన్నెముకగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అనేక కార్యక్రమాలను ఆయన ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా మైత్రేయ కళా క్షేత్రం, జనగామ చిన్నారులు చేసిన సంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, అలాగే ధర్మకంచ జెడ్పీహెచ్ఎస్, జనగామ జెడ్పీహెచ్ఎస్ (బాలికలు), పెంబర్తి ఎంజెపీటీ (బాలికలు) దేశభక్తి గేయాల నృత్యాలు వీక్షకులను అలరించాయి.తరిగొప్పుల మండలంకు చెందిన జాటోతు వీరయ్య విద్యుత్ షాక్ తో మరణించగా. అతని కుటుంబానికి రూ. రెండు లక్షల చెక్ ను అందించడమే గాక ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. నాలుగు లక్షల చెక్ ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిసాయి ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## కస్నాతండాలో 'స్వచ్ఛతా హి సేవ'




లేకుండా సెప్టెంబర్ 17: స్వచ్ఛభారత్ మిషన్ ఏర్పాటై దశాబ్ద కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నెక్కొండ మండలం కస్నా తండాలో తహసిల్దార్ రాజ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. స్వభావ స్వచ్ఛత -సంస్కార్ స్వచ్ఛత ప్రధాన లక్ష్యంగా అక్టోబర్ 2 వరకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తహసిల్దార్ తో పాటు రెవెన్యూ ,పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



గోవిందరావుపేట, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజాపాలన దినోత్సవం గోవిందరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమము ఎంపీడీవో జి జవహర్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీసృజన కుమార్, సూపరిండెంట్ సాయి దుర్గలక్ష్మి, ఇన్చార్జి ఎంపీఓ శరత్ బాబు, ఏపీవో ప్రసూన, కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు, మాజీ ఎంపిటిసి గోపిదాసు ఏడుకొండలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## కాటారంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



కాటారం, సెప్టెంబర్ 17, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి కాటారం మండల అధ్యక్షులు బండ మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చల్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎంతోమంది త్యాగదనులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు, నిజం రాజులు తెలంగాణ ప్రజల మానాలను లెక్కచేయకుండా చట్ట విరుద్ధంగా పనులకు పాల్పడిన నిజాం రాజులను తరిమికొట్టి అసలైన స్వాతంత్రాన్ని తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్న రోజు సెప్టెంబర్ 17 అని. ఈ తేదీ తెలంగాణ ప్రజలను ముమ్మాటికి విమోచన దినమేనని వారు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ 74వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంకయ్య, మండల ఇంచార్జ్ సంపత్, రంజిత్, శ్రీశైలం, సుమన్, డోలి ఆర్జయ్య, ఆశయ్య, బండి రమేష్, పర్వతాలు, వేణు నాయక్, రవీందర్ రెడ్డి, మేకల సంపత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవ... స్వచ్ఛ గ్రామలే లక్ష్యంగా ప్రణాళిక

### డిఎల్పిఓ - కె. రాజీవ్ కుమార్




ఖానాపూరం సెప్టెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలో అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలకు ,సిద్ధమవుతున్నాయి. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తైన సందర్భంగా స్వచ్ఛభారత్ దివస్ను నిర్వహిస్తున్నారు.గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా 'స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని మంగళవారం నుంచి నిర్వహిస్తున్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. 'స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతో దీన్ని చేపడుతున్నారు. మహాత్ముని జయంతి వేడుకల సందర్భంగా ప్రతి పంచాయతీల్లో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివస్ను చేస్తున్నారు. దీనిలో ప్రధాన కార్యక్రమాలివే ప్రతి పల్లెల్లో 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధాన కూడళ్లు, ప్రజోపయోగ స్థలాలు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల్లో చెత్త, మురుగు తొలగిస్తారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రజల శ్రమదానంతో పారిశుద్ధ్య పనులు చేపడతారు. అలాగే కార్యక్రమంలో కంపోస్ట్ షెడ్లలో తడి, పొడి చెత్తను వేరు చేయాలి. చెత్త నుంచి ప్లాస్టిక్, గాజు, ఇతర వస్తువులు వేరుచేయాలి. మిగిలిన తడిచెత్త వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చాలి.అక్టోబర్ 2న చివరి రోజు గ్రామసభల్లో ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించేలా ప్రత్యేక తీర్మానాలు చేయాలి. వస్త్ర సంచులు వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతా ప్రాధాన్యంపై విద్యాలయాల్లో క్విజ్ పోటీల నిర్వహణ, విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి.పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవడమే. ప్రతిజ్ఞ చేయాలనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. దేశ పౌరులను భాగస్వాములుగా చేయడమే కాకుండా స్వచ్ఛతా కార్యక్రమాల్లో వారిని చురుగ్గా పాల్గొనే అవకాశం 'స్వచ్ఛభారత్' దివస్ ద్వారా కలుగుతుంది.స్వచ్ఛత హి సేవలో భాగంగా బుధరావుపేట్ లో డిఎల్పిఓ కె రాజివ్ కుమార్ మొక్కలు నాటడం జరిగిది.స్వచ్ఛత ఈ సేవలో భాగంగా అలాగే జడ్పీహెచ్ఎస్ ఖానాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిఓ సునీల్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి సుప్రజా, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ప్రతిజ్ఞ చేసినారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



గోవిందరావుపేట, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్ సూర్య): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకున్నారు. సెప్టెంబర్ 17న తేదీ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామం చౌరస్తాలో జాతీయ జెండాను బిజెపి మండల కన్వీనర్ మార్క సతీష్ ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు తక్కెళ్ళపల్లి దేవెందర్ రావు మాట్లాడుతూ భారతదేశానికి బ్రిటిష్ వలస వాదుల నుండి స్వాతంత్ర్యం వచ్చి సంబరాలు జరుపుకుంటున్న సమయంలో కూడా తెలంగాణ కి మాత్రం స్వేచ్ఛ స్వాతంత్ర్యం లేక రజాకార్ల చేతిలో తెలంగాణ ప్రజలంతా చిత్రహింసలకు గురయ్యారని తెలిపారు. తెలంగాణలో రజాకార్ల అకృత్యాలు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని హిందూ ధర్మం కోసం పనిచేసే హిందువులను ఊచకోత కోసె వారని, హిందూ పండుగలను సైతం నిషేదించినట్లే ప్రవర్తించారని గుర్తు చేశారు. భారతదేశంలో అంతర్భాగమైన తెలంగాణ భౌగోళిక సరిహద్దులను పాకిస్థాన్ లో కలపాలని ప్రయత్నం చేశారని చివరికి ఓపిక నశించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో మిలట్రీ ని తీసుకుని వచ్చిన తర్వాత ప్రాణ భయంతో శరణు కోరి తెలంగాణ ప్రాంతానికి విమోచనం కలిగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఏనుగు రవిందర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, చందా జ్యోతి, నామవరపు విజయలక్ష్మి, మేరుగు సత్యనారాయణ, సాంసోత్ రాజన్న నాయక్, కర్ర సాంబశివ రెడ్డి, కుమ్మరికుంట్ల సదానందం, ఏదునూరి రమేష్, జాడి వెంకట్, పసుల బాబురావు, భూక్యా సునిల్ లాల్, యార్లగడ్డ నాగేశ్వరరావు, అమ్మ లింగయ్య, సాబాది చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుక



ఖానాపూరం సెప్టెంబర్ 17,సూర్య మేజర్ న్యూస్: శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా అశోక్ నగర్ గ్రామంలోని విశ్వకర్మ సంఘ సభ్యులు అందరూ కలిసి విశ్వకర్మ జెండా ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి స్వీట్స్ పంచారు. జయంతి వేడుకలు పాల్గొన్న వారు.పబ్బోజ్ సత్యనారాయణ,బెజ్జంకి రవి ,బండోజ్ వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల నరసింహచారీ, అకారపు రమేష్,బండోజ్ లాలు,పబ్బోజ్ రమేష్, పబ్బోజ్ రాజు, ప్రసాద్,ముకుందచారి, తదితరులు పాల్గొన్నారు



## అమరుల త్యాగాలు, బలిదానాల ఫలితమే తెలంగాణ

### బిజెపి మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్

చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల బలిదానాలు, అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రజకార్ల మెడలు వంచడంలో దివంగత మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ది సాహసోపేత పాత్ర అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చీకటి చిరంజీవి, బక్కతట్ల రవీందర్, తౌర్రి రాజు, రఘు, తౌర్రి అనిల్, మూటిక కార్తీక్, కామగోని శివ, నామోజు దేవేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా బాధిత కుటుంబ సభ్యుల ఖాతాలో నగదు జమ

### -జిల్లాలోని 1790, కుటుంబాలకు

### 2 కోట్ల, 18 లక్షల, 65 వేలు: కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు బా ధితుల వివరాలను క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి, వాటి ఆధారంగా జిల్లాలోని 1790, కుటుం బాలకు 2 కోట్ల, 18 లక్షల, 65 వేల, రూపాయల నష్టపరిహారం కింద నేరుగా బాధిత కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో (డిబిటీ) ఆన్లైన్ విధానం ద్వారా జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వరద బాధిత గ్రామాలలో ప్రతిరోజు సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు,తడిసిన సర్టిఫికెట్స్ తదితర పత్రాల స్థానంలో కొత్తవి జారీ చేయుటకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహాయంతో పాటు అనేక స్వచ్ఛంద సంస్థలు, ఆర్గనైజేషన్స్, ఎన్జీవోస్, వివిధ సంఘాలు వరద బాధితుల కోసం నిత్యవసర వస్తువులు, ఫుడ్, దుప్పట్లు, తదితర సహాయాలు అందిస్తున్నాయన్నారు.ప్రతినిత్యం ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ గ్రామాలలో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు.వరద ప్రభావిత గ్రామాలలో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, విద్యుత్ సరఫరా, త్రాగునీరు అందించడం, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, చేస్తూ బాధిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



గీసుగొండ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)16 వ డివిజన్ ధర్మారం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానములో విశ్వబ్రాహ్మణ సంఘము కన్వీనర్ కొక్కొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో భాగంగా విశ్వకర్మ భగవానుడికి పుజలు చేశారు.కార్యక్రమంలో విశ్వకర్మ లు యాదగిరి, మదన్ మోహన్, యూగేందర్, రవీందర్, నవీన్, హరికృష్ణ, హరినాథ్, మాజీ సర్పంచ్ గోదాసి సూరయ్య, గంగాధర్,కొట్టేముత్తి లింగం,సంకతాల సమ్మయ్య, పద్మశాలి సంఘము జిల్లా నాయకులు ఎలిగెటి కిష్టయ్య, మహిళలు ఉపేంద్ర, శ్రీదేవి, భాగ్యమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



నెక్కొండ సెప్టెంబర్ 17: నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు , విద్యా సంస్థలలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. నెక్కొండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజా పాలన ఆవశ్యకతను వివరించారు. సెప్టెంబర్ 17 న ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని వివిధ కార్యాలయాలలో ఆయా శాఖల అధిపతులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య తహసిల్దార్ కు మొక్కను అందజేసి ఉద్యోగుల సమక్షంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్); ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు.మంగళవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ 5 సంవత్సరాల్లో రూ. 10 లక్షల కోట్లతో రూ. కోటి పట్టణ గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని, పట్టణంలో నివసించే పేదలకు, మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ ఈఈ దామోదర్ రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పీడీ హర్షవర్ధన్, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ,సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### తెలంగాణ ప్రజా పాలన వేడుకల్లో

### అటవీ ,అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య:అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర అటవీ, అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాదు సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపె డుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తం గా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. 1948, సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో అరవై ఏండ్ల స్వీయ అస్థిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని అన్నారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి శఎనుముల రేవంత్రెడ్డి దార్శినిక పాలనలో విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధికల్పన, వైద్య, విద్య అభివృద్ధి సంక్షేమంతో పాటు ఐటి నుండి అగ్రికల్చర్ వరకు అన్ని రంగాల్లో ఘణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ అనతికాలంలోనే సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు హామీలను అమలు చేసి ప్రజల పట్ల తమకు గల అంకితభావాన్ని చాటుకున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ సేవలను 10 లక్షలకు పెంచడం, రైతు రుణమాఫీ, గృహాజ్యోతి, గృహాలక్ష్మి వంటి పథకాలు అమలు పట్ల ప్రజలలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రజాపాలన పేరిట అభయహస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీ వార్డులకు అధికారులను పంపి గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, సుపరిపాలనపై దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం తొలుత వనరులు, పథకాల అమలుతీరును విశ్లేషించుకుని, గత ప్రభుత్వ పాలనలో కుప్పకూలిన వ్యవస్థలను చక్కదిద్దే పనిని ప్రారంభించినట్లు తెలిపారు. వాస్తవ పరిస్థిని ప్రజలకు వివరించాలన్న లక్ష్యంతో పారదర్శక పాలన అందించడంలో భాగంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుత్ రంగాలపై శ్వేత పత్రాలను విడుదల చేశామన్నారు. ఇంతకాలం ప్రజలకు అందుబాటులో లేని ప్రగతిభవన్ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ముళ్లకంచెల చెర నుంచి విముక్తి కలిగించి జ్యోతి రావు పూలే ప్రజాభవన్ గా నామకరణం చేసి ప్రజల కోసం ద్వారాలు తెరిచామని అన్నారు.ఆరు గ్యారంటీలను ఈ రాష్ట్రంలో ఉన్న పేదలు, నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని మాట ఇవ్వడం జరిగిందని, ఈ ఆరు గ్యారంటీలను నిక్కచ్చిగా అమలు చేసి తెలంగాణ ప్రజలకు ఒక సంక్షేమ రాజ్యంగా, అభివృద్ధి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. చివరి వరుసలోని పేదలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి దరఖాస్తులు స్వీకరించామని, ప్రతి పథకానికి వేర్వేరు దరఖాస్తులు అవసరం లేకుండా ఏ పథకానికి అర్హులైన వారు ఆ పథకానికి దరఖాస్తు చేసేందుకు వీలుగా ఒకే దరఖాస్తును అందుబాటులోకి తెచ్చామని అన్నారు. పరిపాలనను గ్రామాలకు చేర్చాలన్న ప్రభుత్వ ఆలోచన మేరకు గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాలో 137454 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్(సూర్య): ప్రజాపాలన దినోత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయములో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి అనంతరం జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## నూతన ఎస్ఐని కలిసిన కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు



చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): నూతన ఎస్ఐ రాజేష్ రెడ్డిని ఉప్పరపల్లి కాలామ్స్ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. భాషుమియా, పరికి మధుకర్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు, ఫౌండేషన్ సభ్యులు కుక్కల రాజు, కుర్రు రవికుమార్, రెడ్డబోయిన ఓదేలు, పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్: సెప్టెంబర్ 17 :మేజర్ న్యూస్ (సూర్య)మద్యం సేవించి వాహనం నడిపిన మేకల సుమన్,భూక్యా రాజు, నాగారపు ఫరూక్, కొత్తపల్లి యాదగిరి, పెరికాల జనార్దన్ ల కు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే విద్యాసాగర్ రావు మంగళ వారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో ఆది ,సోమవారాల్లో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు. శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. సదరు వ్యక్తులను కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి కుమార్ కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట తహసిల్దార్ ముందు హాజరు పరిచారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ప్రజా పాలన వేడుకలు



కమలాపూర్ సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన వేడుకలను మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు రజాకార్ల భరతం పట్టి అమరులైన వారికి ఘనమైన నివాళి తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి అసలైన స్వాతంత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహసోపేతమైన నిర్ణయాలతోనే తెలంగాణకు విముక్తి జరిగిందని తెలిపారు. నైజాం రజాకారులతో జరిగిన పోరాటాలను అనేకమంది అమరులయ్యారని వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు, డాక్టర్ ప్రియాంక, మౌనిక, పీహెచ్సీ, సిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ టీఎన్జీవోస్ భవన్లో ప్రజా పాలన దినోత్సవం జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ టీఎన్జీవోస్ భవన్ లో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వడ్డే బోయిన శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది తెలంగాణలో సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం అధికారికంగా జరుపుకోవడం శుభ పరిణామం ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పమ్మినాగ బ్రహ్మాచారి జిల్లా కోశాధికారి మైస రోహిత్ కుమార్ జాయింట్ సెక్రెటరీ సురేష్ వాయిస్ ప్రెసిడెంట్ సుభద్ర జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజేశ్వరి డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు మరియు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎగిరిన మువ్వెన్నెల జెండా



ఇనుగుర్తి, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినాన్ని ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో,పాఠశాలలో సంబంధిత అధికారులు జాతీయ జెండాని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్,ఇనుగుర్తి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రూపరాణి,సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ జయ,పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్,మాజీ సర్పంచ్ దార్ల రాముర్తి,తాజుద్దీన్ ఖాన్ మరియు పలు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తల పండుగకు స్థానిక సెలవు ఇవ్వండి

### మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరకి వినతి పత్రం అందించిన ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 17 (మేజర్ న్యూస్): సెప్టెంబర్ మాసంలో ఉత్తరకార్తి మొదటి పాదంలో బుధవారం నాడు కొత్తల (పెద్దల) పండుగకు ఏజెన్సీ ప్రాంతం అయిన ములుగు జిల్లాకు స్థానిక సెలవు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్కకి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరకి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి - ఆచార - సాంప్రదాయాలు ప్రకృతికి అనుబంధముగా జరుపుకునే కొత్తల (పెద్దల) పండుగ అని సెప్టెంబర్ మాసంలో ఉత్తర కార్తె మొదటి పాదం బుధ, గురు ( బేస్త ) వారములలో ఆదివాసీ ఆచార - సంప్రదాయాలతో పండుగను నిర్వహిస్తారని అన్నారు. బుధవారం ఉదయం ఇంటిల్లిపాధి నిద్రలేచి ఇల్లు, వాకిలీ శుద్ధి చేసుకొని, తలంటి స్నానాలు చేసుకొని సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఇంటి వేల్పులకు, కొత్త ధాన్యాలు, సారా, కోడిపిల్ల, బలి ఇచ్చి ఇంటిల్లిపాది సల్లంగా ఉండాలని మొక్కి ఇంటిలో పెతర్లుకు (పెద్దలు) కొత్త దాన్యాలు, పాలు, చెక్కర తో పాయిసం చేసుకొంటారని ఇంటిలో పెద్దలు చనిపోయిన సందర్భంలో గాని, నూతన వధూ వరులను కానీ తమ వంశీకులుగా పూర్తి స్థాయిలో హక్కులు కల్పించే విధంగా తల్లి కోడిని ఇంటి ఈశాన్యం గదిలో నిసాని మొగరానికి మొక్కుకొని ఆచార - సాంప్రదాయాలతో ఇంటిలో ఎన్ని గుంబాలు ఉంటాయో అన్ని గుంబాల వద్ద'ఇప్ప సారా 'ను ఇప్పాకు డొప్పలో పోసి ఒక డొప్పలో పాయిసం ఉంచుతారని సారాయిని ఆరబోసి కోడిని గుంబాలకు అటు ఇటు కొడుతూ వడ్డే సెలవు అడుగుతూ కోడిని కొట్టి చంపి కోడిని ముక్కలు చేసి విడివిడిగా పడి అన్నం వండి వడ్డె అనుమతితో వంశ సభ్యులందరికి వడ్డించి శానార్తి (సెలవు) అనే పదంతో సెలవు అడిగి అందరు భోజనం చేస్తారని బుధ, గురువారంలలో జరిగే ఈ కొత్తల (పెద్దల) పండుగ ప్రతి ఆదివాసి జరుపుకుంటారని ములుగు జిల్లాలో స్థానిక సెలవుని ప్రకటించి



ఆదివాసి లు కొత్తల (పెద్దల) పండుగను పెద్ద ఎత్తున జరుపుకునే లాగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లెం అప్పయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, రాష్ట్ర కార్యదర్శి అన్నవరం రవికాంత్, నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే

### బీజేపీ ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో సంబంధంలేదు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్



తొర్రూరు, సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని, తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం తొర్రూర్ మండలంలో కంటయపాలెం గుర్తురు అమ్మాపురం గోపాలగిరి గ్రామాలలో అమరవీరుల స్తూపాల కు పుష్పాంజలి ఘటించి సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ వారోత్సవాలను ముగింపు సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు మాట్లాడుతూ, భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరీ నీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యం తో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైన దని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని వారికి సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటం ద్వారా 3 వేల గ్రామ ల లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయి అని వారు తెలిపారు.. సెప్టెంబర్ 17 వతేదీ వరకు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని,ఆనాటి సామాన్య ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజెప్పాలని కోరారు. నాటి పోరాట ఫలితంగానే తెలంగాణల్లో ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు కేంద్రంలో బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి ఎలక్షన్లలో ఓటర్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 చరిత్రలో ఏం జరిగింది దాని ప్రాధాన్యత ఏమిటి సెప్టెంబర్ 17 కు వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ నెరవేర్చే బాధ్యత ఈ తరం పై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మా సిపిఎం పార్టీ తొర్రూర్ మండల నాయకులు , డోనక దర్గయ్య, మర్కా సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమగా

---

## స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

### ఎంపీడీవో నర్సింగరావు

సెప్టెంబర్ 17 తొర్రూర్ మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావు అన్నారు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలలో భాగంగా నేడు నాంచారి మడూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో నర్సింగరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సెప్టెంబర్ 17 న తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన దినోత్సవం మొదలుకొని,అక్టోబర్ 2 న గాంధీ జయంతి వరకు అన్ని గ్రామ పంచాయతీ లలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని వారు తెలిపారు.గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రం చేస్తూ,దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందులను పిచికారి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ రెండు వరకు కొనసాగించాలని అందుకు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించి విజయవంతం చేయాలని వారు



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పూర్ణచందర్, ఏపీఓ మధు, పంచాయతీ కార్యదర్శి బానోత్ సతీష్,ఫీల్ అసిస్టెంట్ బంగారి రాము, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

---


## జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన

## స్పెషల్ ఆఫీసర్ శంకర్ నాయక్



పర్వతగిరి ( సెప్టెంబర్ 17 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జెండా ఆవిష్కరణను ఎంపీడీవో శంకర్ చేశారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ ప్రభుత్వము ద్వారా టీజీఎస్ఆర్టీసీ సంస్థ హెడ్ ఆఫీస్ ఆదేశాల మేరకు ప్రతి డిపోలో కార్యక్రమము మరియు జెండా వందనము చేయుటకు ఆదేశాలు రాగా మహబూబాబాద్ డిపో లో డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపో యొక్క స్థితిగతుల గురించి రీజియన్ లో మహబూబాబాద్ డిపో యొక్క స్థానము మనము తీసుకోవలసిన జాగ్రత్తలు కండక్టర్ డ్రైవర్లు ఇంకా ఎక్కువగా కష్టపడాలని మొదలగునవి తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సూపర్డెంట్ శ్యాం ప్రసాద్.మల్లికార్జున ఎడిసిలు సారయ్య, బిజీ మూర్తి. పాపిరెడ్డి, సెక్యూరిటీ ఇంచార్జ్ సత్యనారాయణ మరియు డిపో ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

---



## లింగాల ఎంజెపి పాఠశాలకు

## మిషన్ భగీరథ నీరందించాలి

### ఎమ్మెల్యేకు వినతి

గణపురం సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్:గణపురం మండలం గాంధీనగర్ కు చెందిన ఎం జె పి మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాల పాఠశాల లింగాలలో నిర్వహిస్తుండగా అక్కడ తాగునీటి సమస్య పరిష్కరించాలని మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన కాంగ్రెస్ నాయకులు బోనాల రాజమౌళి గుర్రం తిరుపతి గౌడ్ లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు వినతి పత్రం అందజేశారు. లింగాల ఎం జె పి పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా పాఠశాలకు నీటిని సరఫరా చేయాలని వినతిలో పేర్కొన్నారు. తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో సమీక్ష నిర్వహించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

### విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 17 : హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, పోచమ్మ కుంట, మోడల్ గ్రేవీ యార్డ్, గ్రేటర్ వరంగల్ పరిధిలోని పార్కు స్థలాల ఆక్రమణ, రీజినల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణ, నాలాల ఆక్రమణలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, వాటి పురోగతి, నిధుల కేటాయింపు, డంపింగ్ యార్డ్, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు, ఓ ఆర్ ఆర్ పనులు, కాజీపేట ఆర్ఓబి, తదితర అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, మున్సిపల్, సాగునీటి పారుదల, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండో పెద్ద నగరమైన వరంగల్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, అందుకే తనను ఈ జిల్లాకు ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించారని పేర్కొన్నారు. అందుకే వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఎడ్యుకేషన్, హెల్త్ అనేవి రెండు కళ్ళలాంటివని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం తో పాటు వరంగల్ నగరాభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించినట్లు పేర్కొన్నారు. నగర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులను కూడా విడుదలయ్యేందుకు కృషి చేస్తామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటికి నిధులను కేటాయిస్తామన్నారు. పేదలకు పెద్దదిక్కుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఉందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టు పక్కల ఉన్న జిల్లాలు , ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి వైద్య సేవల కోసం నిరుపేదలు వస్తుంటారని అలాంటి ఆసుపత్రిలో మందుల కొరత అనేది సహించలేనిదని అన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో మందుల కొరత రాకుండా చూసుకోవడంలో అధికారులు ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విద్య వైద్యంపై ఎమ్మెల్యేలు తరచుగా పర్యటించాలన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా పర్యవేక్షించాలన్నారు. అధికారులు సమన్వయంతో కృషి చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చునని అన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో ఫిర్యాదులను స్వీకరించి వాటికి



సంబంధించిన నివేదికను అందించాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముప్పు నుండి ప్రజలను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాపాడినందుకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, తప్పకుండా ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పాత్రికేయుల ఇంటి స్థలాల విషయంలో కాలయాపన చేసిందని పేర్కొన్నారు. అలా కాకుండా అర్హులైన వారి జాబితాను ఆయా కమిటీలు అందిస్తే ఇంటి స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటి స్థలాల విషయంలో ఆయా యూనియన్లు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో ఒకసారి సమావేశమై చర్చించాలన్నారు. ఇటీవలనే హైదరాబాదులో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినట్లు పేర్కొన్నారు. నాలాలపై ఎలాంటి నిర్మాణాలు ఉన్న ఉపేక్షించవద్దని, ఎంతటి వారు ఉన్న వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాలాలపై నిరుపేదలు ఉన్నట్లయితే వారికి సరైన చోట నివాసం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే తీసుకుంటుందని, ఎంత పెద్ద వాళ్ళు తీసుకున్న ప్రభుత్వం ఊరుకోదన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు ఏవైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు




తీసుకోవాలన్నారు. కళాక్షేత్రం ప్రారంభోత్సవం కోసం వచ్చే నెల రెండవ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఉండనుందని పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం సంబంధించిన వివిధ అంశాలపై ఆర్ అండ్ బి మంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నగరాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ఇంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు డంపింగ్ యార్డ్ సమస్య ప్రస్తావనకు వచ్చిందని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం జరగాలని అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం మరిన్ని నిధులను కేటాయించాలని అన్నారు. స్మార్ట్ సిటీ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. వరంగల్ లో అనేక పురాతన ఆలయాలు నెలవై ఉన్నాయని, వాటి పునరుద్ధరణ పనులను పూర్తి చేసినట్లయితే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా వరంగల్ నిలుస్తుందన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్కు స్థలాలు చాలా చోట్ల కబ్జాకు గురయ్యాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. విలువైన పార్కు స్థలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ ఎంజీఎం అభివృద్ధికి, వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. ఆయా జిల్లాలకు సంబంధించిన, గ్రేటర్ వరంగల్ సంబంధించిన వివిధ అంశాలను గురించి కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలియజేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్, కుడా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

### ఉప్పరపల్లిలో అన్నదానం



చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే మీలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ఉప్పరపల్లి గ్రామంలో ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుల మతాలతో సంబంధం లేకుండా అందరిని ఆహ్వానించడం జరిగింది. మహమ్మద్ ప్రవక్త సూచించిన విధంగా ప్రజలందరూ సన్మార్గంలో నడిచి చెడును విడనాడి సమాజ శ్రేయస్సుకు ప్రజలందరూ ఏకమై నడవాలని ముస్లిం సోదరులు కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లింలు జలీల్, ఆఫీస్, షరీఫ్, మదిన మసీద్ కమిటీ సభ్యులు, కలామ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి. భాషమియా, కార్యదర్శి పరికి మధుకర్, శ్రీ పాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కరుణాకర్ రెడ్డి, కోటి, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగరవేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్




చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా,గీమండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి

### బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేష్

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేష్, చెన్నారావుపేట బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మూడు రమేష్ లు డిమాండ్ చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం న్యాయం కాదన్నారు.వెంటనే సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ధారావత్ శ్రీనివాస్, మాదాసి కుమార స్వామి, నాయకులు సాదు నర్సింగరావు, నర్మెట్ట సాంబయ్య, బానోతు గణేష్, గుగులోతు రాజేందర్, రాజు నాయక్, సుమన్ రాథోడ్, రాజశేఖర్, విజేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల స్ఫూర్తి గడ్డ పరకాల

**అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో**

**తన మార్క్ కనిపించేలా నిస్వార్ధంగా పనిచేస్తున్న**

**అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదు**

**డిసెంబర్ 9న సోనియా జన్మదినం రోజున**

**తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తాం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల ,సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్: త్యాగధనుల స్ఫూర్తి గడ్డ పరకాల గడ్డ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని అమరధామం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా అమరదామంలోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా నిజాం పాలనలోని హైదరాబాద్ సంస్థానం ఉన్నదని వారి నిరంకుశ పాలనలో ప్రజలు మరో 13 నెలల పాటు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. భారత యూనియన్ లో హైదరాబాదు సంస్థానం విలీనం చేయాలని పరకాల ప్రాంత విమోచనోద్యమకారులు ఆందోళనకు దిగి భారత జాతీయ జెండా ఎగుర వేయడానికి పరకాలకు వస్తున్నారాని తెలిసి నిజాం కాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు అడ్డుకొని





విమోచన ఉద్యమకారులను ఊచకోత కోశారని తెలిపారు. ఆనాటి యోధుల సజీవ శిల్పాలు ఈ అమరధామం అని పరకాల త్యాగ ధనుల స్ఫూర్తియే తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు. వచ్చిన తెలంగాణలో నేడు తెలంగాణ ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా జరపాలని నిర్ణయిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుపు కుంటున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజల అభిప్రాయంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి అభిప్రాయాలను ప్రతిబింబించేలా పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. తాను రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో తన మార్క్ కనిపించేలా గుర్తింపు గౌరవం పొందేలా నిస్వార్ధంగా పని చేస్తున్నానని అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ శుభ సమయంలో రాజకీయాలు మాట్లాడొద్దని అనుకున్నానని తెలిపారు. డిసెంబర్ 9న సోనియా జన్మదినం రోజున తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తాం అని అన్నారు. అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అప్పుడేమైనా గాడిద పళ్లు తోముతున్నారా మీరు తెలంగాణ తల్లి విగ్రహం పెడితే వద్దనేవారు ఎవరు అని బి ఆర్ ఎస్ నాయకులను ప్రశ్నించారు.దేశ సమగ్రతకు ప్రాణాల అర్పించిన కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం అని, అటువంటి నేత విగ్రహానికి పెట్టడాన్ని ఆహ్వానించడానికి పోయి కేవలం రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నెహ్రూ బతికి ఉండగా ఇందిరా గాంధీ ఏ పదవీ తీసుకోలేదని ఇందిరమ్మను పేదలు ఇప్పటికీ దేవతలా పూజిస్తున్నారు,బ్యాంకుల జాతీయకరణ, రాజాభరణాలు రద్దు చేయడంతో పాటు పేదలకు భూపంపిణీ చేసి ఇళ్లు ఇచ్చారని అన్నారు. రాజీవ్ గాంధీ మరణించినా సోనియమ్మ ఏ పదవీ తీసుకోలేదని,2004 నుంచి 2014 వరకు సోనియా, రాహుల్ ఏ పదవీ తీసుకోలేదని ప్రాణ త్యాగం అంటే ఇందిర, రాజీవ్ గాంధీది అన్నారు. పదవీ త్యాగం అంటే సోనియా, రాహుల్ గాంధీలది అని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అటవి శాఖ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాక



తాడ్వాయి సెప్టెంబర్ 17మేజర్ న్యూస్ సూర్య: నేడు అటవీ శాఖ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య బుధవారం రానున్నారు. తాడ్వాయి మేడారం మధ్యలో దట్టమైన అటవీ ప్రాంతంలో గత నెల ఆగస్టు 31న సుడిగాలి సంభవించి టోర్నడ తరహాలో భారీ సుడిగాలు వచ్చి లక్షల రూపాయల విలువ చేసే చెట్లు కూలిన ప్రదేశాన్ని పరిశీ లించనున్నారు.అటవీ శాఖకు చెందిన అధికారులు అప్రమత్తమయ్యారు. చెట్లు కూలిపోవడంతో అడవులను సందర్శించనున్నారు. ఆప్రదేశాల చెట్లను పెంచి ఏ విధంగా అభివృద్ధి చేయాలో అటవీశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం

## నాగేంద్రస్వామిని దర్శించుకున్న చల్లా దంపతులు



పరకాల ,సెప్టెంబర్ 17, మెజార్ న్యూస్: వరంగల్ శంభునిపేటలోని శ్రీ నాగేంద్ర స్వామిని మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు చల్లా దంపతులకు తీర్ధ ప్రసాదాలు అందచేసి ఆశీర్వచన చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం

### జాతీయ జెండా ఆవిష్కించిన పల్లె కుమార్



తొర్రూరు సెప్టెంబర్17 మెజర్న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక వివేకానంద సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతధేశం మొత్తానికి ఆగస్టు 15,1947లో స్వాతంత్రం సిద్దిస్తే నిజాం నవాబు పాలనలో ఉన్న తెలంగాణా ప్రాంతానికి మాత్రం సెప్టెంబర్ 17,1948లో స్వాతంత్రం వచ్చింది అని, నిజాం నవాబు పాలనలో నరకం చవిచూసిన తెలంగాణ ప్రజలకు భారత ప్రథమ హోం మంత్రి వర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ప్రత్యేక చొరవ చూపి ఆపరేషన్ పోలో ద్వారా నిజాం నవాబు మెడలు వంచి తెలంగాణ ప్రజలకు విముక్తి ప్రసాదించాడని తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చాలా ముఖ్యమైన రోజు అని, తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపాలని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసిఆర్ పై శివాలెత్తిన రేవంత్ రెడ్డి నేడు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు అని ప్రశ్నించారు.కేవలం మజ్లిస్ నేతల ఒత్తిడి కి తలొగ్గి కాంగ్రెస్ ప్రభుత్వం విమోచనా ఉత్సవాలు జరుపకుండా,ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోంది అని,గత రెండు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణా విమోచనా ఉత్సవాలు చేపడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, బీజేపీ బీజేవైఎం నాయకులు రచ్చ కుమార్,పైండ్ల రాజేష్, గడల శేఖర్, కాగు నవీన్,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్,నూకల నవీన్, పప్పు శెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ,నర్కుటి ఛలపతి రాజ్, భూక్యా నాగేష్, శివగణేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## మల్లికుదుర్లలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

వేలేరు సెప్టెంబర్ 17 సూర్య న్యూస్: తెలంగాణ రాచరిక పాలన నుంచి భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభు త్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లికుదుర్ల గ్రామపంచాయతీలో కార్యదర్శి వెంకటేష్ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ భారత యూనియన్ లో కలవడానికి ప్రజలు పడిన కృషిని, నాయకులు చేసిన పోరాటాలను వివరించారు . అలాగే స్వచ్ఛతా హి, సేవ కార్యక్రమంలో భాగంగా వచ్చిన ప్రజా ప్రతినిధులు అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు అందరూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. జడ్పీహెచ్ఎస్ స్కూల్లో వన మహోత్సవం పేరిట మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మల్లయ్య ఎంపీడీవో లక్ష్మీప్రసన్న ఎంపీ ఓ విమల ఏపీఓ విజయ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఫీల్ అసిస్టెంట్ మల్లన్న ఉపాధ్యాయులు మాజి సర్పంచ్ గోదల రాజిరెడ్డి, బొజ్జ రవీంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## సిఆర్పి కవితకు ఆర్థిక సహాయం అందజేత



దంతాలపల్లి(సూర్య మేజర్ న్యూస్): మండలం, ముప్పారం కలాన్ కాంప్లెక్స్ లో 15 సంవత్సరాలుగా సి ఆర్ పిగా విధులు నిర్వహిస్తున్న కవిత ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన మున్నేరు వాగు ఉప్పొంగడం కారణంగా ఆ వరదల్లో వారు అద్దెకు ఉంటున్న ఇల్లు పూర్తిగా మునిగిపోవడం జరిగింది. ఇంట్లో ఉన్న పూర్తి సామాను, బియ్యం సర్టిఫికెట్స్, ఫ్రిడ్జ్ ,కూలర్స్ మరియు మిగతా అన్ని వస్తువులు ఉపయోగించుకోవడానికి లేకుండా అయ్యాయి అని తెలుసుకొని సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘంగా యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(టి యస్ యూ టి ఎఫ్) దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో 10616/- రూపాయలను,అలాగే పెద్దముప్పారం హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు మరియు,ఉపాధ్యాయులు 10,000/- లను మండల నోడల్ అధికారి యమ్.శ్రీదేవి,యూటీ ఎఫ్ మహ-బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ ఆధ్వర్యంలో శ్రీమతి కవిత గారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి యస్ యూటీ ఎఫ్ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య మండల అధ్యక్షులు కొండ యాకయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన వంశీకృష్ణ ఉపాధ్యక్షులు రాపోలు విజయ్ కుమార్ గ,భూక్యా పార్వతి

# బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

## అమరవీరులకు నివాళులర్పించిన బిజెపి నాయకులు

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

పరకాల, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్: తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పరకాల బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్ లు పాల్గొన్నారు. మొదటగా అమరవీరుల మైదానంలో అమరవీరులకు నివాళులర్పించి, శక్తి స్తల్ వద్ద విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం మొత్తం స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వస్తే మనకు తెలంగాణ కు మాత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. నిజాం రజాకార్ల ఆధీనంలో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా స్వాతంత్ర్యం రావడం జరిగిందని రజాకారులకు ఎదురు నిలిచి పోరాడిన తెలంగాణ గడ్డ మన పరకాల పురిటి గడ్డ అని అన్నారు. రజాకార్ల ఆకృత్యాలను ఎదురొడ్డి పోరాడిన తెలుగు గడ్డ మన పరకాల అని అలాంటి పరకాలకు ఒక గుర్తింపుగా అమరవీరుల స్థూపాన్ని నిర్మించిన ఘనత మన విద్యాసాగర్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్



పార్టీ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పరకాలకు ప్రత్యేక హోదాను కల్పించాలని డిమాండ్ చేశారు.

### నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

శక్తి స్తల్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. తదనంతరం పరకాల ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన



కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, కొండి జితేందర్ రెడ్డి, పరకాల కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, ముష్క దేవేందర్, ఉట్టి కుమారస్వామి, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, పరకాల మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, జిల్లా కార్యదర్శి యర్రం రామన్న, నాయకులు మేకల రాజవీరు, బాసాని సోమరాజు చందుపట్ల రాజేందర్ రెడ్డి, దగ్గు విజేందర్ రావు, మారేడుగొండ భాస్కర చారి, నాగేల్లి రంజిత్, మిడిదొడ్డి నరేష్, దుబాసి కృష్ణ ప్రసాద్, పాలకుర్తి తిరుపతి, సాదా మధుకర్, ముత్యాల దేవేందర్, కానుగుల గోపీనాథ్, ఇరుసల సదానందం, మంతెన సంతోష్, రఘుపతి, రాజు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదాని సిమెంట్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే




పర్వతగిరి (సెప్టెంబర్ 17 )సూర్య న్యూస్: అదానీ సిమెంట్ వారి ఆధ్వర్యంలో 'ఇంజనీర్స డే' సందర్భంగా 15 సెప్టెంబర్ 2024 – దిగ్గజ ఇంజనీర్ సర్ ఎం. విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నగరంలోని ఇంజనీర్లు తమ కుటుంబసభ్యులతో కలిసి హనుమకొండలోని కడాయి హోటల్లో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా మరియు హృదయపూర్వకంగా జరిగాయి.కార్యక్రమం లాంఛనప్రాయ స్వాగతంతో ప్రారంభమైంది, ఇక్కడ ఇంజనీర్ల సహకారం హైలైట్ చేయబడింది. స్థానిక ప్రముఖులు, సీనియర్ ఇంజనీర్లు ప్రసంగిస్తూ, దేశాభివృద్ధిలో ఇంజనీర్లు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తు చేసుకున్నారు. తరతరాలుగా ఇంజనీర్లకు స్ఫూర్తిదాయకంగా కొనసాగుతున్న సర్ ఎం. విశ్వేశ్వరయ్యకు ఈ ప్రసంగాలు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా వరంగల్ ఇంజనీర్లు, అంబుజా మరియూ ఎసిసి డీలర్స్, అదానీ సిమెంటు ఆంధ్ర మరియూ తెలంగాణ టెక్నికల్ హెడ్ ఏడుకొండలు, ఆఫీసర్స శివకుమార్, సత్యం, వెంకట్ నరసింహ , శ్రావణ్ పాల్గొన్నారు.






## పరకాల ఎంపీడీవో కార్యాలయంలో

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపిడిఓ

పరకాల ,సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్: ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం పరకాల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం



గణపురం సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు ను వ్యతిరేకిస్తూ మంగళవారం గణపురం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన పద్దతి మార్చుకోవాలని అన్నారు ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేస్తే పతనం తప్పదని ఈ సందర్భంగా అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని, అన్ని వర్గాల ప్రజల కోసం పని చేయాలని అన్నారు సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహా ఏర్పాటు రాజకీయ కోణం ఉందన్నారు. వాళ్ళు ప్రజల దృష్టిని పక్కదారి పట్టే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేరని, రేవంత్ ప్రభుత్వం రైతులను ఇబ్బద్దులు పెడుతుందని, ఋణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు పెట్టి రైతులను నట్టేట ముంచుతున్నారని, 6 గ్యారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ, కుట్ర పూరితంగా తెలంగాణ తల్లి, ఉద్యమ చరిత్రను, కెసిఆర్ పేరును లేకుండా చేయాలని చేస్తున్నారని, ప్రజల పక్షాన ఎన్నికల హామీల అమలు కోసం పార్టీ నేతృత్వంలో ఎప్పటికప్పుడు పోరాటం కొనసాగిస్తామని , ఇప్పటికైనా ప్రజలకు మంచి చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, డా, జనయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, గండు శ్రీధర్, కడారి ఓదెలు, పల్లెబోయిన సదయ్య, ఎలబోయిన భద్రయ్య, గాదె శేఖర్, చాడ సర్వేషం,అల్లూరి శ్రీనివాస్, బొట్ల స్వామి, మార్త సుధాకర్, విష్ణు, వాజీద్ , బుక్యా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జల్లిలో గోదాం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

### చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల నాయకులు తొగరు చెన్నారెడ్డి



చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి గ్రామంలో గోదాం నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల నాయకులు తొగరు చెన్నారెడ్డి, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్ లు కోరారు. మంగళవారం చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రజినికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జల్లి గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం చేపట్టడానికి సుముఖంగా ఉన్నారన్నారు. గ్రామంలోని పోచమ్మ గుడి సమీపంలో ప్రభుత్వ స్థలం 2 ఎకరాలు ఉందని ఆ స్థలం రోజురోజుకు అన్యాక్రాంతమవుతుందని చుట్టూ ఉన్న నాలుగు గ్రామాల రైతుల ప్రయోజనం దృష్ట్యా గోదాం నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగపండ్ల చిన్న రాజు, యాట శ్రీనివాస్, మహమ్మద్ సుభాన్, నూనె స్వామి, బోడ విజేందర్, మంద శంకర్, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.